జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

గురువారం | 12-2-2026 | శ్రీకాకుళం | సంపుటి: 3 సంచిక: 590 పేజీలు: 4 వెల: రూ.7





# ఈ మాస్టర్.. మాయలోడు!

**కంప్యూటర్ పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయుడు.. వలపు పాఠాలు చెబుతున్నాడు.. కొందరితో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడు. మాయమాటలు చెప్పి వశపరచుకుంటున్నాడు.. తనను భార్య వదిలేసిందని నమ్మబలికి మరీ ఓ యువతిని ఎత్తుకెళ్లి పోయిన ప్రబుద్ధుడు. కేసు నమోదైందని తెలిసి అభం శుభం తెలియని ఆ అమ్మాయిని తీసుకువచ్చి ఇంట్లో వదిలేసిన మాస్టర్ మైండ్ నిర్వాహకుడు. భార్యకు విడాకులు ఇవ్వకుండానే మరో యువతిని తాళికట్టిన మాయదారి మన్మథ.. అలియాస్ సుమిత్.. బాధితులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి.**

- * కంప్యూటర్ పాఠాలు చెప్పకుండా.. వలపు మాటలు చెప్పే కేటుగాడు
- * నెల రోజుల కిందట ఓ యువతిని లేపుకెళ్లిన మాస్టర్ మైండ్ కంప్యూటర్ నిర్వాహకుడు
- * వజ్రపుకొత్తూరు పీఎస్‌లో ఫిర్యాదు చేసిన ఆ యువతి తల్లిదండ్రులు
- * విషయం తెలిసి తాపీగా కాశీబుగ్గ చేరుకున్న నిర్వాహకుడు
- * పెళ్లి చేసుకున్నామని చెబుతున్న ఆ యువతి
- * 2021లోనే వివాహం చేసుకున్న ప్రబుద్ధుడు
- * ఆమెకు విడాకులు ఇవ్వకుండా మరో యువతితో పెళ్లి
- * ఎస్పీ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసిన వివాహితతో పాటు యువతి తల్లిదండ్రులు
- * తమకు న్యాయం చేయాలని అభ్యర్థన
- * ఇప్పటి వరకూ కేసు నమోదు చేయని వజ్రపుకొత్తూరు పోలీసులు
- * ఎస్పీ గారు.. మాకు న్యాయం చేయండని కోరుతున్న బాధితురాలి తల్లిదండ్రులు

**శ్రీకాకుళం క్రైం, ఫిబ్రవరి 12 (వార్త):** వజ్రపుకొత్తూరు మండలం బాతుపురం గ్రామానికి చెందిన ఓ యువతి కాశీబుగ్గలో డిగ్రీ చదువుతూ, విరామ సమయంలో కాశీబుగ్గలోని మాస్టర్ మైండ్ కంప్యూటర్స్‌లో కంప్యూటర్ కోర్సు నేర్చుకునేందుకు వెళ్లింది. గత ఐదు నెలలుగా ఆమె అక్కడ కంప్యూటర్ కోర్సు నేర్చుకుంటోంది. గతనెల 16న కాశీబుగ్గ వెళ్లిన ఆమె తిరిగి ఇంటికి చేరలేదు. దీంతో తల్లిదండ్రులు తెలిసిన వారి ఇంట, బంధువుల ఇంటా వెదికారు. చివరకు కంప్యూటర్ సెంటర్‌కు, ఆ సెంటర్ నిర్వాహకుడి ఇంటికి సైతం వెళ్లారు. నిర్వాహకుడు, మాస్టర్ సుమిత్ అలియాస్ మన్మధ కూడా ఆరోజు నుంచే కనిపించడం లేదు. దీంతో ఆ యువతి తల్లిదండ్రులు వజ్రపుకొత్తూరు పోలీస్‌స్టేషన్‌లో కుమార్తె కనిపించడం లేదని గతనెల 19న ఫిర్యాదు చేశారు. అదే ఫిర్యాదులో సుమిత్‌పై తమకు అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. దీంతో అక్కడి పోలీసులు వారి ఫోన్‌ను ట్రాప్ చేశారు. మధ్యప్రదేశ్‌లో ఉన్నట్టు గుర్తించారు. తనపై కేసు నమోదైన విషయం తెలుసుకున్న సుమిత్ వెంటనే తన స్వగ్రామమైన కాశీబుగ్గకు ఆ యువతితో కలిసి వచ్చేశాడు. దీంతో ఆ యువతి తల్లిదండ్రులు వారింటికి వెళ్లారు. తల్లిదండ్రులపై సుమిత్ దుర్భాషలాడడంతో వారు వజ్రపుకొత్తూరు పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఎస్‌ఐను కలిశారు. దీంతో సుమిత్‌తో పాటు యువతి తల్లిదండ్రులను ఎస్‌ఐ పిలిపించి కౌన్సెలింగ్ చేశారు. కంప్యూటర్ సెంటర్ నిర్వాహకుడి సుమిత్‌కు 2021లో దూరపు బంధువైన ఓ యువతితో వివాహమైంది. వారిద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో వివాహమైన మూడు నెలల తర్వాత నుంచి విడివిడిగా ఉంటున్నారు. ఈ మాస్టర్‌కు పలువురు యువతులతో అక్రమ సంబంధాలు ఉండడం, కంప్యూటర్ సెంటర్‌కు వచ్చిన వారితో అసభ్యకరంగా ప్రవర్తించడంతో తాను విడిగా ఉండాల్సివస్తోందని అతడిని వివాహం చేసుకున్న మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. కంప్యూటర్ సెంటర్‌లో చదువుకునేందుకు వెళ్లిన తన కుమార్తెకు మాయమాటలు చెప్పి లోబర్చుకోవడమే గాకుండా, లేపుకొనిపోయాడని, ఇదేంటని అడగ్గా దురుసుగా ప్రవర్తిస్తున్నాడని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. వజ్రపుకొత్తూరు పోలీస్‌స్టేషన్‌లో తమకు న్యాయం జరగకపోవడంతో ఈనెల 9న జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌సెల్‌లో ఆ అమ్మాయి తల్లిదండ్రులతో పాటు గతంలో వివాహం చేసుకున్న యువతి సైతం ఏఎస్పీకి.. మాస్టర్స్ మాస్టర్ మైండ్ కంప్యూటర్స్ నిర్వాహకుడు, మాస్టర్ సుమిత్‌పై ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం చేయాలని కోరారు. కాగా, నా ఇంటికి వచ్చి భార్యను వారి తల్లిదండ్రులు వచ్చి కిడ్నాప్ చేశారని సుమిత్ కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేయడం కొసమెరుపు. మాస్టర్స్ మాస్టర్ మైండ్ కంప్యూటర్స్ నిర్వాహకుడిపై పలువురు ఆరోపణలు చేస్తున్నారు. కంప్యూటర్ నేర్చుకునేందుకు వచ్చిన వారిలో కొందరితో అసభ్యకరంగా ప్రవర్తిస్తాడని, మాయమాటలు చెప్పి లోబర్చుకుంటాడని స్వయంగా భార్యే చెబుతుండడం గమనార్హం.





## మాస్టర్‌పై ఆరోపణలు

కాశీబుగ్గలోని మాస్టర్ కంప్యూటర్స్ నిర్వహిస్తున్న మాస్టర్‌పై చాలామంది ఆరోపణలు చేస్తున్నారు. గతంలో ఇలానే చాలా మందికి మాయమాటలు చెప్పి లైంగిక వేధింపులకు గురిచేశాడని, గుసగుసలు వినిపించాయి. అయితే తనకు చాలామంది పెద్దలతో పరిచయాలు ఉన్నాయని, తనను ఎవరూ ఏమీ చేయలేరని బహిరంగంగా చెబుతుండడంతో ఎవరూ కూడా ఫిర్యాదు చేసేందుకు ముందుకురాలేదని అతడిని వివాహం చేసుకున్న భార్యే చెబుతోంది. తమకు న్యాయం జరిగేలా చూడాలని, తమలా ఇంకెవరూ బాధపడకూడదని, ఆ మాయదారి మోసగాడి వలలో పడకుండా తగు చర్యలు చేపట్టాలని యువతి తల్లిదండ్రులు.. జిల్లా ఎస్పీని కోరుతున్నారు.

## మాకు న్యాయం చేయండి: యువతి తండ్రి

నా కుమార్తె కంప్యూటర్ విద్యను చదువుకునేందుకు మాస్టర్ కంప్యూటర్స్ సెంటర్‌కు వెళితే మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకుంటానని చెప్పి లేపుకొనిపోయాడన్నారు. వజ్రపుకొత్తూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని, అక్కడి నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో న్యాయం చేయాలని కోరుతూ జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్‌సెల్‌లో ఫిర్యాదు చేశానన్నారు. తనకు, తన కుమార్తెకు సుమిత్‌తో ప్రాణహాని ఉందని, న్యాయం చేయాలని కోరారు. నా కుమార్తెలా ఎవరూ మోసపోకూడదని ఆవేదన వ్యక్తం చేశారు.

## నాలా ఎవరూ మోసపోకూడదు

కాశీబుగ్గలోని మాస్టర్ కంప్యూటర్స్ నిర్వాహకుడు సుమిత్ అలియాస్ మన్మధతో తనకు 2021లోనే వివాహం జరిగిందన్నారు. కొద్ది రోజులు బాగానే ఉండేవాడని, ఆ తర్వాత శాడిస్టుగా మారాడన్నారు. నిత్యం వేధించేవాడని, తనకు వివాహం జరగకముందే ఇనిస్టిట్యూట్‌లో వేరే యువతితో లైంగిక సంబంధం ఉండేదన్నారు. ఈవిషయాన్ని ప్రశ్నిస్తే తనను హింసించేవాడన్నారు. పెద్దల సమక్షంలో చర్చలు కూడా జరిపామన్నారు. టార్చర్ భరించలేక తాను అతడి నుంచి వేరుగా ఉంటున్నానని వాపోయింది. చాలా మంది అమ్మాయిలను వివాహం చేసుకుంటానని మోసగించాడని వాపోయింది. విడాకులు కావాలని కోరానని, పట్టించుకోవడం లేదన్నారు. తనకు విడాకులు ఇవ్వకుండా మరో యువతిని పెళ్లి చేసుకున్నట్టు తెలిసిందన్నారు. దీంతో జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశానన్నారు.

## సీఐ ఏమన్నారంటే..

మాస్టర్ కంప్యూటర్స్ నిర్వాహకుడు నిర్వాకంపై కాశీబుగ్గ సీఐ రామకృష్ణను 'జాతీయ వార్త' వివరణ కోరగా, వజ్రపుకొత్తూరు మండలం బాతుపురంనకు చెందిన యువతి తల్లిదండ్రులు వజ్రపుకొత్తూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో కూడా నిర్వాహకుడి భార్యతో పాటు ఈ యువతి తల్లిదండ్రులు సైతం ఫిర్యాదు చేశారని, విచారణ చేస్తున్నామన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం




## రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలి మృతి



**నరసన్నపేట, ఫిబ్రవరి 11(వార్త):** జమ్ము గ్రామ సమీపంలో వేకువజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధురాలు అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికుల వివరాల ప్రకారం, పాతపట్నం మండలం తిడిమి గ్రామానికి చెందిన జానకమ్మ (62) ఆటోలో నరసన్నపేటకు వచ్చారు. జమ్ము గ్రామం వద్ద రహదారిని దాటుతున్న సమయంలో బుడితి నుంచి నరసన్నపేట వైపు వస్తున్న కారు ఆమెను ఢీకొట్టింది. ప్రమాదం తీవ్రంగా ఉండటంతో జానకమ్మ ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించే చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలు, వాహనదారుడి వివరాలు తదితర అంశాలపై విచారణ కొనసాగుతోంది. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## రైలు నుంచి జారిపడి వ్యక్తికి గాయాలు



**సోంపేట ఫిబ్రవరి 11(వార్త):** బిరుసువాడ కాలనీ వద్ద బుధవారం ఉదయం నడుస్తున్న రైలు నుంచి జారిపడి ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. సోంపేట నుంచి పలాస వైపు వెళుతున్న రైలు నుంచి జారి పడటంతో తలకు గాయాలు కావడంతో గమనించిన కొందరు అంబులెన్స్ సమాచారం ఇచ్చారు. అంబులెన్స్ వెంటనే చేరుకొని బాధితున్ని సోంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుడు ఒడిస్సా ఛత్రపూర్‌కు చెందిన వ్యక్తిగా తెలిసింది. ప్రస్తుతం ఆయన పరిస్థితి స్థిరంగా ఉన్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి.

# ఎస్ఎస్ఏలో సుప్రీంకోర్టు తీర్పును అమలుచేయాలి



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 11(వార్త):** రాష్ట్రంలో సర్వ శిక్షా అభియాన్ పథకం కింద నియమితులైన పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు విషయంలో తాజాగా సుప్రీంకోర్టు వెలు వరించిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆర్ట్, క్రాఫ్ట్, హెల్త్ పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ల యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ గుడివాడ. కామేశ్వరరావు మాట్లాడుతూ ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుత పరిస్థితులను అర్థం చేసుకున్న సుప్రీం న్యాయమూర్తులు జస్టిస్ పంకజ్ మిట్టల్, జస్టిస్ ప్రసన్న బి.వరాలే త్రిసభ్య కమిటీ తో కూడిన ధర్మాసనం తాజాగా చారిత్రక తీర్పు వెలువరించినట్లు తెలిపారు. 10 సంవత్సరాలుగా పనిచేస్తున్న 'కాంట్రాక్ట్' ఉద్యోగులుగా పరిగణించడానికి వీల్లేదని, పూర్తిస్థాయి ఉపాధ్యాయులే అవుతారని స్పష్టం చేసిందని పేర్కొన్నారు. విద్య హక్కు చట్టం 2009 క్రింద జిల్లాలో పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు 2013 నుంచి రెగ్యులర్ ఉపా ధ్యాయులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అందరికీ నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్. నిర్దేశించిన ప్రాథమిక విద్యార్హతలు కలిగి ఉన్నాయని పేర్కొన్నారు. మాతో అతి తక్కువ వేతనానికి పని చేయించుకోవడం రాజ్యాంగంలోని 23వ అధికరణం ప్రకారం 'వెట్టిచాకిరి' కిందకు వస్తుంది అని స్పష్టం చేసిందున ధర్మాసనము సమాన పనికి సమాన వేతనం వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. పాఠశాల పూర్తి సమయం విధులు నిర్వహించేలా నియమకాలు జరిపిన ఏడాది తరువాత ఒక్క పూటకే పరిమితం చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం మోసం చేయడమేనని తెలిపారు. తాము శాశ్వత సిబ్బందితో సమానమైన పనులు చేస్తున్నప్పటికీ 'తాత్కాలికం' అని ముద్ర వేసి పెన్షన్, పీఎఫ్, హెల్త్ ఇన్సూరెన్స్ వంటి ప్రాథమిక హక్కులను నిరాకరించడం తమ గౌరవానికి భంగం కలిగించడమే అని సుప్రీంకోర్టు తేల్చి చెప్పిన విషయాన్ని వివరించారు.

ఈ పథకంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు వేతనం చెల్లించాల్సిన బాధ్యత ప్రాథమికంగా రాష్ట్ర ప్రభుత్వానిదేనని ధర్మాసనం తెలిపిందన్నారు. ఇప్పటికైనా సుప్రీం ధర్మాసనం తీర్పును గౌరవించి శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని, కూటమి ప్రభుత్వం తమ కుటుంబంలో శాశ్వత ఆనందం కల్పించాలని కామేశ్వరరావు వివరించారు.

## మాలువ పాఠశాలలో తాగునీటి సమస్య



**సారవకోట, ఫిబ్రవరి 11(వార్త):** మాలువ ప్రభుత్వ పాఠశాలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నట్లు హెడ్‌మాస్టర్ చిన్నాల రోజారాణి తెలిపారు. బుధవారం ఈ సమస్యపై వైస్ ఎంపీపీ ప్రతినిధి ఎస్.మురళీధర్‌తో కలిసి ఎంపీడీఓను కలిసి వివరించారు. పాఠశాలలో విద్యార్థులు తాగునీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటూ వినతి పత్రాన్ని ఎంపీడీఓ మురళీమోహన్ కుమార్‌కు అందజేశారు. సమస్యను అత్యవసరంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని కోరారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ స్పందిస్తూ, పాఠశాలను స్వయంగా సందర్శించి పరిస్థితిని పరిశీలించి తాగునీటి సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా వేగంగా చర్యలు తీసుకోవాలని పాఠశాల యాజమాన్యం విజ్ఞప్తి చేసింది.

## లకిమేర పాఠశాలను సందర్శించిన ఎంఈఓలు



**నరసన్నపేట, ఫిబ్రవరి 11(వార్త):** లకిమేర ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎంఈఓలు ఉప్పాడ శాంతారావు, పేడాడ దాలినాయుడు బుధవారం సందర్శించారు. పాఠశాలలో జరుగుతున్న ఎఫ్ఏ-4 పరీక్షలను పరిశీలించి నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్షల అనంతరం విద్యార్థుల సామర్థ్యాలను నేరుగా ప్రశ్నించి వారి అభ్యాస స్థాయిని తెలుసుకున్నారు. రాబోయే పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులు బోధనపై మరింత శ్రద్ధ పెట్టాలని తెలిపారు. అదనంగా పాఠశాల రికార్డులను తనిఖీ చేసి, నిర్వహణ విధానంపై ఆరా తీశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా పర్యవేక్షించి, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎంఈఓలు తెలిపారు.

## శ్రీముఖలింగంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు



**జలుమూరు, ఫిబ్రవరి 11 (వార్త):** మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని జలుమూరు మండలం శ్రీముఖలింగంలో పారిశుధ్య పనులను ముమ్మరంగా చేపడుతున్నట్లు గ్రామ సర్పంచ్ సతీశ్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ, ఉత్సవాలకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గ్రామంలో బ్లీచింగ్ పౌడర్ చల్లడం, మురుగు కాలువలను శుభ్రపరచడం, ప్రధాన రహదారులను పరిశుభ్రం చేయడం వంటి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని వివరించారు. ఆలయ పరిసర ప్రాంతాలను ప్రత్యేకంగా శుభ్రపరిచి భక్తులకు స్వచ్ఛమైన వాతావరణం కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఉత్సవాల విజయవంతానికి గ్రామస్తులు, భక్తులు సహకరించాలని సర్పంచ్ కోరారు. పరిశుభ్రత పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## దేశవ్యాప్త కార్మిక సమ్మెకు మద్దతు తెలపండి -



**నరసన్నపేట, ఫిబ్రవరి 11(వార్త):** కార్మిక హక్కులు, కార్మిక చట్టాలను పరిరక్షించుకునేందుకు చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకుడు వై. చలపతిరావు పిలుపునిచ్చారు. బుధవారం నరసన్నపేట మండలంలోని స్థానిక భవన నిర్మాణ కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు కార్మికులకు అన్యాయం చేసే విధంగా కొత్త చట్టాలను అమలు చేస్తున్నాయని ఆరోపించారు. కార్మికుల హక్కులను కాపాడేందుకు దేశవ్యాప్తంగా సమ్మెకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ సమ్మెలో కార్మికులందరూ ఐక్యంగా పాల్గొని తమ ఐక్యతను చాటుకోవాలని కోరారు. కార్మిక సంక్షేమం, ఉద్యోగ భద్రత, కనీస వేతనాల పరిరక్షణ వంటి అంశాలపై పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు. సమావేశంలో పలువురు కార్మికులు పాల్గొని సమ్మెకు మద్దతు తెలిపారు.

## లోక్‌అదాలత్‌లో కేసులు పరిష్కరించాలి

**పలాస, ఫిబ్రవరి 11 (వార్త):** మార్చి 14న జరగబోయే జాతీయ లోకదాలత్లో పరిష్కరానికి కృషి చేయాలని పలాస జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారు పలాస/కాశీబుగ్గ, వజ్రపు కొత్తూరు, పలాస ఎక్సైజ్ పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మార్చి 14న జరగబోయే జాతీయ లోకదాలత్లో ఎక్కువ సంఖ్యలో పెండింగ్ లో గల క్రిమినల్ కేసులను పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాశీబుగ్గ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై.రామకృష్ణ, రూరల్ సీఐ ఎం తిరుపతిరావు, ఎక్సైజ్ ఎస్సై కె. రవిశంకర్, పోలీసులు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## జనరల్ డీఎస్సీలో గిరిజన పోస్టులు రాజ్యాంగ విరుద్ధం




**మెళియాపుట్టి, ఫిబ్రవరి 11(వార్త):** షెడ్యూల్డ్ ఏరియాల్లో గిరిజనులకు మాత్రమే కేటాయించాల్సిన సుమారు 3వేల ఉపాధ్యాయ పోస్టులను జనరల్ డీఎస్సీలో కలిపి భర్తీ చేయడం రాజ్యాంగ విరుద్ధమని దీనివల్ల అర్హత ఉన్న గిరిజన యువతి, యువకులు అన్యాయానికి గురవుతున్నారని ఆదివాసి గిరిజన చైతన్య వేదిక సభ్యులు సవర చౌక్కారావు, బిడ్డిక ఉమ మహేశ్వరరావు, గుర్రం రామచంద్రరావు తదితరులు ఒక ప్రకటనలో తెలియజేశారు. గిరిజన ప్రాంతాల యువతీ--యువకులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఈ విధంగా పోస్టులను జనరల్ అభ్యర్థులతో భర్తీ చేయడం ద్వారా గిరిజన నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని ధర్మాసనం స్పష్టం చేసిందని, డీఎస్సీ ద్వారా ఇప్పటికే పోస్టులు భర్తీ అయిపోయిన నేపథ్యంలో నియమితులైన అభ్యర్థుల భవిష్యత్తు ఏంటని కూడా ధర్మాసనం ప్రశ్నించిందని, గిరిజన సంక్షేమ శాఖధికారుల అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రజాస్వామ్య వ్యవస్థపై నమ్మకం కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోందని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసిందని, షెడ్యూల్డ్ ఏరియాలో ఎన్ని పోస్టులు గిరిజన అభ్యర్థులతో భర్తీ అయ్యాయి, ఇంకా ఎన్ని ఖాళీలు మిగిలాయి అనే పూర్తి వివరాలతో దాఖలు చేయాలని ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్‌ను కోర్టు ఆదేశించిందని వారు అనేక అంశాలను ప్రకటనలో తెలియపరిచారు.

# ప్రతి రైతు గుర్తింపు సంఖ్య కలిగి ఉండాలి



**మెళియాపుట్టి, ఫిబ్రవరి 11(వార్త):** ప్రతి రైతు గుర్తింపు సంఖ్య కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి ఎస్. దానకర్ణుడు అన్నారు. మండలంలో గల కొసమల, వసుంధర గ్రామలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం కార్యక్రమాన్ని బుధవారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన క్షేత్రస్థాయిలో రైతులతో మాట్లాడుతూ యాజమాన్య పద్ధతుల పైన తగిన సలహాలు సూచనలతో పాటు రబీలో పండించే మొక్కజొన్న, అపరాలు, వరి, నువ్వులు, పొద్దుతిరుగుడు తదితర పంటలో యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు అవగాహన కల్పించమన్నారు. రైతులు రబీలో పండిస్తున్న పంటలను కచ్చితంగా గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా పంట నమోదు చేసుకోవాలని, రైతులకు రైతు గుర్తింపు సంఖ్య తప్పనిసరిని మండలంలో రైతుసేవ కేంద్రలలో గ్రామ వ్యవసాయ సహాయకుల వద్ద గ్రామాల వారిగా పెండింగ్ ఉన్న రైతులు జాబితా ఉన్నాయని రైతులందరూ కూడా గ్రామ వ్యవసాయ సహాయకులు వద్ద రైతు గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవాలని ఫిబ్రవరి నెలాఖరులో ఇంకా ఎవరైనా రైతులు రైతు గుర్తింపు సంఖ్య చేసుకొనట్లయితే స్థానిక గ్రామ వ్యవసాయ సమీకరణ సంప్రదించి రైతు గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవాలన్నారు. మండలంలో ఎరువులు లభ్యముగా ఉన్నాయని రైతు సేవ కేంద్రం చాపర, పిఏసిఎస్ కోసమల, శ్రీ శ్రీనివాస్ ఫెర్రిలైజర్ అండ్ కో, శ్రీ రామ ట్రేడర్ మెలియాపుట్టిలో యూరియా లభ్యంగా ఉన్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులతో పాటు గ్రామ వ్యవసాయ సహాయకులు క్రాంతి, జరిత, కూటమి నాయకులు, రైతులు తదితరులున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన సన్నద్ధం కావాలి

### -జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కరరావు పిలుపు



**మందస, ఫిబ్రవరి 11(వార్త):** స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన సన్నద్ధం కావాలని, కూటమి నాయకులు కార్యకర్తలు పరస్పరం సహకరించి కూటమి అభ్యర్థుల గెలుపుకి కృషి చెయ్యాలని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మజ్జి భాస్కరరావు పిలుపునిచ్చారు. మందస మండలంలోని అంబుగాంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ స్వరూపాన్ని సమగ్రంగా మార్చే దిశగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. గ్రామీణాభివృద్ధిని రాష్ట్ర ప్రగతికి పునాదిగా భావిస్తూ పల్లెల సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. కూటమి ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనను ప్రధాన ధ్యేయంగా పెట్టుకొని వేగవంతమైన చర్యలు చేపడుతోందన్నారు. గ్రామీణ రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధి, పాఠశాలలు, ఆరోగ్య సదుపాయాల మెరుగుదల వంటి అంశాల్లో గణనీయమైన మార్పులు తీసుకువస్తోందన్నారు. పంచాయతీలకు అధికారం, బాధ్యతలను బలోపేతం చేస్తూ పారదర్శక పాలనను అమలు చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పథకాల అమలులో స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష కూడా చురుకుగా పాల్గొంటూ, నియోజకవర్గంలోని ప్రతీ గ్రామానికి అభివృద్ధి పనులు చేరేలా కృషి చేస్తున్నారు. గ్రామాల అవసరాలను గుర్తించి తక్షణ పరిష్కారాల కోసం అధికారులతో సమన్వయం చేస్తూ ప్రజలకు మరింత చేరువగా పనిచేస్తున్నారన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దూరదృష్టి, ఎమ్మెల్యే గౌతు శిరీష కృషితో గ్రామాలు అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతున్నాయన్నారు. ప్రతీ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం సంకల్పబద్ధంగా పనిచేస్తోందన్నారు. గ్రామీణ ప్రజల సంక్షేమం, యువత ఉపాధి, మహిళా సాధికారత, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలకు ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని, గ్రామంలోని సమస్యలను గ్రామ ప్రజలు గుర్తించి ప్రభుత్వ దృష్టికి ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చినట్లయితే వెంటనే పరిష్కారం లభిస్తుందని, మన గ్రామాల అభివృద్ధి గ్రామ ప్రజలు చేతుల్లో ఉందని ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మజ్జి భాస్కరరావు తెలిపారు.

# లింగోద్భవానికి మహారాణికి ప్రత్యేక ఆహ్వానం



**జలుమూరు, ఫిబ్రవరి 11(వార్త):** శ్రీకాకుళం జిల్లా, దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీముఖలింగేశ్వర స్వామి వారి క్షేత్రంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఈ నెల 15వ తేదీ నుంచి 18వ తేదీ వరకు వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయ వంశపారంపర్య అనువంశిక ధర్మకర్త పర్లకిముడి మహారాణి కళ్యాణి గజపతి ని అర్చక కుటుంబీకులు ప్రత్యేకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. తరతరాలుగా సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్న లింగోద్భవ ఘట్టానికి ప్రత్యేక అతిథిగా విచ్చేయాలని మహారాణి ని ప్రార్థించినట్లు అర్చక వర్గాలు తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా జరిగే అభిషేకాలు, ప్రత్యేక పూజలు, రాత్రి జాగరణ కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మికానందాన్ని పంచనున్నాయి. అదేవిధంగా శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ కి కూడా మహాశివరాత్రి ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆలయ ప్రతినిధులు అందజేశారు. ఉత్సవాల విజయవంతమైన నిర్వహణకు జిల్లా యంత్రాంగం సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీముఖలింగేశ్వరాలయం ప్రధాన అర్చకులు నాయుడు గారి రాజశేఖర్ పాల్గొన్నారు. మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని వేలాది మంది భక్తులు క్షేత్రానికి తరలివచ్చే అవకాశం ఉన్నందున ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. అర్చకులు భక్తులు నుండి అక్రమ వాసులు మార్చుకోవాలి అని అలగే దేవధాయ సేఖ గుడి కి వచ్చేయ్ అధయాని గుడి అభివృద్దికి ఉపయోగించాలి అని ప్రధాన అర్చకులు నాయుడు గారి రాజశేఖర్ పత్రిక ముఖంగా తేలిపారు.

## 24 కేజీల గంజాయితో నలుగురి అరెస్టు



**నరసన్నపేట, ఫిబ్రవరి 11(వార్త):** మడపాం టోల్‌ప్లాజా వద్ద నిర్వహించిన పోలీసు తనిఖీలలో రెండు వేర్వేరు కేసుల్లో 24 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు సీఐ ఎం. శ్రీనివాసరావు, ఎస్సై గణేశ్ తెలిపారు. మంగళవారం రాత్రి బందోబస్తు తనిఖీల్లో భాగంగా అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా గంజాయి ప్యాకెట్లు లభించినట్లు వెల్లడించారు. బుధవారం సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలు తెలియజేశారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆసిఫ్ ఖాన్, అదిల్‌లను ఒక కేసులో, మరో కేసులో ఇస్కో రైతా, సాగర్లను అరెస్టు చేసినట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న గంజాయి సుమారు 24 కేజీలుగా ఉన్నట్లు పేర్కొన్నారు. నిందితులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పట్టులోగాం గిరిజన ఆశ్రమంలో అభివృద్ధి పనులు



**మందస, ఫిబ్రవరి 11(వార్త):** మందస మండలంలోని కొండలోగాం పంచాయతీలో గల పట్టులోగాం బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో సర్పంచ్ సవర రోజా, ఢిల్లేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగాయి. బావి వద్ద తాగు నీటి ప్లాట్ ఫారం నిర్మించారు. అదేవిధంగా డ్రైనేజీలను శుభ్రపరచారు. కొన్నింటిని పునఃనిర్మించారు. ఈ సందర్భంగా రోజా, ఢిల్లేశ్వరరావులు మాట్లాడుతూ స్కూల్ అభివృద్ధి ధ్యేయంగా అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ డి.రవిశంకర్, ఆశ్రమం హెచ్ఎం శారద తదితరులు పాల్గొన్నారు.

## 13న మందసలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మందస, ఫిబ్రవరి 11(వార్త):** మందస మండలంలో ఈ నెల 13న కొన్ని ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గుల్ల యజ్ఞేశ్వరరావు, జూనియర్ ఇంజనీర్ ఎల్.దినకర్ చెప్పారు. 33/11కేవీ హరిపురం సబ్ స్టేషన పరిధిలో గల ఆర్డీఎస్ఎస్ ఉద్దానం ఫీడర్ బైఫిరికేషన్ పనులు కారణంగా హరిపురం, బాలిగాం, అంబుగాం, లోహరిబంద, బేతాళపురం, రట్టి, బహడపల్లి, వీరబద్ర, వీరగున్నమ్మపురం, కుంటికోట, పిడిమందస, సువర్ణపురం పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందన్నారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, వినియోగదారుల సహకరించవలసిందిగా వారు కోరారు.

## రైల్వే స్టేషన్ అభివృద్ధికి సహకరించండి

**కంచిలి ఫిబ్రవరి 11(వార్త):** సోంపేట రైల్వే స్టేషన్ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరించాలని కంచిలికి చెందిన పలువురు ప్రముఖులు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును కోరారు. శ్రీకాకుళం క్యాంపు కార్యాలయంలో బుధవారం మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. కంచిలికి చెందిన జగదీష్ పట్నాయక్ కొత్తకోట శేఖర్ ఇప్పిలి కృష్ణారావు కొల్లి ఈశ్వరరావు బంగారు కోరయ్య తదితరులు మంత్రిని కలిసి రైల్వే స్టేషన్ సమీపంలో గల శ్రీ కంచమ్మ తల్లి ఆలయానికి భక్తులు రాకపోకలు సాగించేందుకు అండర్ పాసేజ్ లేదా ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని కోరారు. వెంటనే మంత్రి రామ్మోహన్ నాయుడు ఫోన్ లో ఉన్నతాధికారులతో మాట్లాడి సోంపేట రైల్వే స్టేషన్ వద్ద రాకపోకల సమస్యను పరిశీలించి తగు ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# ప్రభుత్వాస్పత్రుల పటిష్టతకు ఎమ్మెల్యే శిరీష విజ్ఞప్తి

## -ఐఏఎస్ గోపాలకృష్ణతో భేటీ

**పలాస, ఫిబ్రవరి 11 (వార్త):** పలాస నియోజకవర్గంలోని పి.హెచ్. సి., సి. హెచ్. సిల్లోని పలు సమస్యలను ఆరోగ్య శాఖ జాయింట్ సెక్రెటరీ రోణంకి గోపాలకృష్ణ దృష్టికి పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష తీసుకువెళ్లారు. సచివాలయంలోని ఆయన కార్యాలయంలో బుధవారం పలాస ఎమ్మెల్యే ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ప్రభుత్వ వైద్యాశాలలను మరింత పటిష్టం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఆయన సానుకూలంగా స్పందించి, పలాస నియోజకవర్గంలోని ఆస్పత్రుల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని స్పష్టం చేశారు. మీరు తీసుకువచ్చిన సమస్యలపై దిష్టి పెడతానని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా, ఐఏఎస్ గోపాలకృష్ణ స్వస్థలం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలోని పారసంబ కావడం గమనార్హం.



# ఆకతాయిలకు అడ్డాగా నెహ్రూ పార్కు

## -వాకర్స్ క్లబ్ సభ్యుల ఆవేదన

**పలాస, ఫిబ్రవరి 11 (వార్త):** పలాస మున్సిపాలిటీ చెందిన ముత్యాలమ్మ కోనేరు గుట్టపై ఉన్న నెహ్రూ పార్క్ ఆకతాయిలకు అడ్డగా మారిందని పలువురు వాకర్స్ క్లబ్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం పలాస మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఐ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో ఉన్న ఏకైక పార్క్ ఇప్పుడు ఆకతాయిలకు అడ్డాగా మారిందని, పార్క్ లో చుట్టుపక్కల ఉన్న చెత్త అంతా పారబోయడంతో పాటు, పార్కులో ఉన్న ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నాశనం చేయకుండా చూడాల్సిందిగా వాకర్స్ క్లబ్ వాళ్ళు పలాస ఎమ్మెల్యేని సంప్రదించగా స్పందించిన పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష సుమారు 10,00,000 రూపాయలు వెచ్చించి పార్క్ చుట్టూ లైటింగ్ ఏర్పాటు చేసారని పలాస మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పుడు కొందరు తాగుబోతులు, ప్రేమ జంటలు, ఆకతాయిలు రాత్రిపూట ఆ లైట్లను పగలగొట్టి పార్కును అందవిహీనంగా తయారు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వాకర్స్ క్లబ్ వారు మున్సిపాలిటీ కమిషనర్ ఐ శ్రీనివాసరావును కలిసి పార్క్ కు ఒకవైపు మాత్రమే ప్రహరీ ఉందని, మిగతా వైపు లేకపోవడంతో ఆకతాయిలు సులభంగా లోపలకి వచ్చి ఇబ్బందులు గురిచేస్తున్నట్టు, ఈవిషయంపై గతంలో ఉన్న కమిషనర్ని కలిసిన ఫలితం లేకపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పార్క్ కు చుట్టూ సరైన కంచె వేయించి, లైట్లను ఏర్పాటు చేయాల్సిందిగా కమిషనర్ ని వాకర్స్ క్లబ్ సభ్యులు కోరారు. దీనిపై స్పందించిన కమిషనర్ తప్పకుండా పార్కులో పేరుకుపోయిన చెత్తను తొలగింపజేసి, పార్కుకు అవసరమైన రక్షనని ఏర్పాటు చేయిస్తామని అన్నారు. వాకర్స్ క్లబ్ సభ్యులు కమిషనర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ సభ్యులు దడియాల నరసింహులు, హనుమంతు మురళీమోహన్ దొర, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు ఏపీజీబీ సేవలు బంద్

**మందస, ఫిబ్రవరి 11(వార్త):** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఈ నెల 12న ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ సేవలు అందుబాటులో ఉండవని బ్రాంచ్ మేనజర్ కరాశ జనార్ధన్ చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ అధికారులు, ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు ఒక్క రోజు సమ్మెలో భాగంగా బ్రాంచ్ బంద్ ఉంటుందన్నారు. సమ్మె కారణంగా బ్యాంకు సేవలు అందుబాటులో ఉండవని, ఇతర సేవలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఖాతాదారుల సేవలకు కలిగిన అసౌకర్యానికి మేము చింతిస్తున్నామని, మీ సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు.



# మహోన్నత వ్యక్తి దీన్ దయాళ్ ఉపాధ్యాయ



**జి.సిగడాం, ఫిబ్రవరి 11(వార్త):** సమాజంలో చిట్టచివరి వ్యక్తికి కూడా స్వాతంత్ర్య ఫలాలు అందాలని, అందుకోసం నిరంతరం పరితపించిన మహోన్నత వ్యక్తి పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అని బీజేపి మండల అధ్యక్షులు పైల విష్టుమూర్తి కొనియాడారు. దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రం బలిజీ కళ్యాణ మండపంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భనాయకులు మాట్లాడుతూ పండిట్ దీన్‌దయాళ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. అంత్యోదయ సిద్ధాంతాన్ని ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి వజ్జపర్తి రఘురాం, సర్పంచ్ ప్రతినిధిగౌరీ జిల్లా ఒబీసీ మోర్చా కార్యదర్శి గణపతి,ఒబీసీ మోర్చా మండల అధ్యక్షుడు నాగవరపు పోలిరాజు,త్రినాధరావు, పైడి శంకరరావు, గట్టెం అప్పలరాజు, సోట్టేనా శంకర్, చిరంజీవి, డకర గోవింద, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయిని సంధ్యారాణికి సత్కారం



**పలాస, ఫిబ్రవరి 11 (వార్త):** పలాస మండలం సూదికొండ ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని సమీరాకు కంటిచూపు శస్త్ర చికిత్స విజయవంతం అవడానికి సహాయ సహకారాలు అందించిన తమ్మినాన సంధ్యారాణికి స్కూల్స్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు తమ్మినాన చందనరావు, నెమలిపురి విష్ణుమూర్తి కాశీబుగ్గలోని సూదికొండ ప్రాథమిక పాఠశాలకు వెళ్లి అభినందనలు తెలియజేస్తూ బుధవారం సత్కరించారు. పట్టువదలని ఆమె ప్రయత్నం ఆ చిన్నారి జీవితంలో వెలుగులు నింపిందన్నారు. సొంత పిల్లలనే పట్టించుకోని ప్రస్తుత రోజులల్లో ఒక ఉపాధ్యాయరాలు విశాఖపట్నంలోని ఆసుపత్రిలో విద్యార్థిని వెన్నంట ఉండి కంటివెలుగు ప్రసాధింపజేయడం మొత్తం ఉపాధ్యాయ లోకానికి గర్వాంగా ఉందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్. డిల్లేశ్వరరావు, రేణుక, పద్మకుమారి, హేమలత, ఆశారణి తదితరులు పాల్గొన్నారు.

# శెహభాష్ 'భాస్కరా' !

## -బ్రహ్మోత్సవాల్లో వేలమందికి సేవ

## -మందస పోస్టాఫీస్ పీఎం 'దాసరి' ఔదార్యం

## -అభినందించిన భక్తులు

**మందస, ఫిబ్రవరి 11(వార్త):** మందస పోస్టాఫీసు పోస్టుమాష్టర్ దాసరి భాస్కరరావు ఓ బ్రాండ్ ఐకాన్.. ఉద్యోమంటే అందరూ చేస్తారు కానీ.. మానవత్వం, మంచితనంతో చేసే అధికారులు, ఉద్యోగులు మాత్రం కొంతమందే ఉంటారు. విధి నిర్వహణలో సేవలు.. నిజ జీవితంతో మానవత్వంతో భాస్కరరావు ముందుకెళ్తున్నారు. ఆయన చేస్తున్న సేవలకు ప్రజలు ఫిదా అవుతున్నారు. నిజానికి ఆయనో వన్ మేన్ ఆర్మీగా చెప్పుకోవచ్చు. మరి పూర్తిస్థాయి వివరాల్లోకి వెళ్లాం... మందస పట్టణంలోని శ్రీవాసుదేవుని 17వ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా బుధవారం స్వామివారి కళ్యాణం ఎంతో ఘనంగా జరిగింది. భక్తులు భారీ సంఖ్యలో వస్తారని అంచనా వేశారు. భక్తులకు సేవలందించడానికి పోస్టుమాష్టర్ దాసరి భాస్కరరావు ముందుకు వచ్చారు. బుధవారం వేకువజామునుంచే ఏర్పాట్లు ప్రారంభించారు. మందస పట్టణంలోని ముఖ్యకూడలి బస్టాండ్లో మంచి టెంట్ ఏర్పాటు చేసి, భక్తులకు నిలువ నీడ కల్పించారు.



అదేవిధంగా మంచినీరు, మజ్జిగ, వాటర్ మిలన్, పులిహోరా, తేనీరు తదితర సదుపాయాలను కల్పించారు. వేలమంది భక్తులు రాకపోకలు సాగించే ఈ కూడలిలో భక్తులు భారీ సంఖ్యలో మందస పోస్టాఫీసు సేవలను చక్కగా సద్వినియోగం చేసుకున్నారు. ఎన్నడూలేని విధంగా పీఎం భాస్కరరావు చేసిన ఆలోచన మంచి సత్ఫలితాలను ఇచ్చింది. భక్తుల దాహార్తితో పాటు నిలువనీడ, ఆకలితో భక్తులకు అల్పాహారం అందజేసి, దాతృత్వం చాటుకున్నారు. పోస్టాఫీసు ఆధ్వర్యంలో ఇటువంటి మంచి కార్యక్రమం చేయడం పట్ల భక్తులు, స్థానికులు, ప్రజలు పోస్టు మాష్టర్ దాసరి భాస్కరరావు అభినందించారు.



## సేవా శిబిరాన్ని ప్రారంభించిన పోస్టల్ సూపరింటెండెంట్ హరిబాబు

మందస పోస్టాఫీసు ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా శిబిరాన్ని పోస్టల్ సూపరింటెండెంట్ వి.హరిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా హరిబాబుతో పాటు పోస్టల్ ఇన్ స్పెక్టర్ ఎన్.శ్రీకాంత్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ఉద్యోగుల్లో ఉదారతతో ఉండాలని కోరారు. కార్యక్రమంలో పోస్టల్ అసిస్టెంట్ దుమ్ము ఉమాశంకర్, బీపీఎం సీహెచ్ భూపతి(రమేష్), జీడీఎస్ బొంపాడ ఉమామహేశ్వరరావు, సల్ల ప్రదీప్, కొత్తపల్లి లక్ష్మణరావు, నాగేశ్వర ప్రదీప్, బి.కళావతి, సిబ్బంది కొర్ల నాగేశ్వరరావు, వడ్డి అప్పారావు, గుంట హరికృష్ణ, బెనుమాధవ్ పట్నాయిక్, ఎం.కృష్ణారావు, ఎస్.బాలకృష్ణ, భగవతి చరణ్ ఆచార్జో, తలగాన భారతి తదితరులు పాల్గొని, సహాయ సహకారాలు అందించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్జీటీలకు ఓటుహక్కు కల్పించాలి

## -స్కూల్ టీచర్స్ అసోసియేషన్ డిమాండ్



**పలాస, ఫిబ్రవరి 11 (వార్త):** ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు(ఎస్జీటీ) ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటుహక్కు కల్పించాలని స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (ఏపీఎస్టీఏ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శ, తమ్మినాన చందనరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెమలిపురి విష్ణుమూర్తి డిమాండ్ చేశారు. పలాస మండలం పర్యటనలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలు కాశీబుగ్గ, సాయికాలనీ, పెంటవీధి, మోడల్ ప్రైమరీ పాఠశాలు శాసనాం, ఉదయపురం, మెయిన్ స్కూల్ పలాస, సూదికొండ తదితర పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. శాసనాం మోడల్ ప్రైమరీ ఆవరణలో మాట్లాడుతూ అవసరమైతే పార్లమెంట్ లో చట్టం సవరించే విధంగా రాష్ట్రప్రభుత్వం ప్రయత్నం చేయాలన్నారు. అదేవిధంగా 12 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ప్రతీ ఎస్జీటీ ఉపాధ్యాయునికి శీస్కూల్ అసిస్టెంట్ కేడర్ ఇవ్వాలని, దీని వలన ప్రభుత్వంపై ఎటువంటి ఆర్థిక భారం పడదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక విద్య బలోపేతానికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు విద్యార్థుల సంఖ్య పెంచుకొనేలా వారి ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వం తోడ్పాటు నందించాలన్నారు. ప్రతి పాఠశాలలోను పూర్వ ప్రాథమిక విద్యను ప్రారంభించి, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని సూచించారు.తెలుగు, హిందీ, పీడీ పోస్టులను అర్హత కలిగిన ఎస్జీటీలతో పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దానేటి కామేశ్వరరావు, వరప్రసాదు, రమణ, ఇంద్రతనయ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలోనే చేరండి

## -ప్రిన్సిపాల్ కె.సింహాచలంనాయుడు

**కవిటి ఫిబ్రవరి 11(వార్త):** బుధవారం మండలంలోని ఇద్దివానిపాలెం, బొరివంక ఉన్నత పాఠశాలల్లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది ప్రత్యేక అడ్మిషన్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ కే. సింహాచలం నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం విద్య కోసం కోట్లాది రూపాయలను ఖర్చు పెడుతోందని, దానిని ఉపయోగించుకొని గ్రామీణ విద్యార్థులు విద్యను అభ్యసించాలని కోరారు. ముందుగా విద్యార్థులు 10వ తరగతి పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించి, కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్య కోసం చేరాలని విద్యార్థులకు సూచించారు. మంచి సైన్స్ లాబరేటరీలు, గ్రంథాలయం, నిష్ణాతులైన అధ్యాపకులు, ఆధునిక తరగతి గదులు, త్రాగునీరు, మరుగుదొడ్లు తో పాటు ప్రభుత్వం కళాశాల విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, పోటీ పరీక్షలకు ప్రత్యేక స్టడీ మెటీరియల్ ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్లో ప్రతి ఏడాది అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించడంతోపాటు ఉత్తమ మార్కులను విద్యార్థులు సాధిస్తున్నారని తెలిపారు. గతంలో ఎపిఇఎ సెట్, వి.ఐ.టి లలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, సీట్లు సాధించిన ఘనత మన కళాశాలకు ఉందని తెలిపారు. సబ్జెక్టుతో కూడిన మార్కులు సాధించాలంటే కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే విద్యార్థులు చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి.విష్ణుమూర్తి, పి.హరి, బి,శ్రీను బాబు, జె.పాపారావు పాల్గొన్నారు.



# బడిలో విద్యార్థులను చేర్పించేలా కృషి చేద్దాం



**మెళియాపుట్టి, ఫిబ్రవరి 11(వార్త):** ప్రభుత్వ బడిలో విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెంచేలా ప్రతి ఒక్కరం కృషి చేద్దామని మండల విద్యాశాఖ అధికారి మల్లారెడ్డి పద్మనాభరావు అన్నారు. ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో భాగంగా మండలంలో గల మాకనపల్లి ఎంపీపీ ఎస్ పాఠశాలను బుధవారం నాడు ఆయన సందర్శించారు. పాఠశాలలో గ్రామానికి చెందిన సర్పంచ్ ప్రతినిధి తాడేలా రామరాజు, గ్రామ పెద్దలు, ఫీల్డ్ అసిస్టెంట్ సిరిపురం జగదీశ్, అంగన్వాడి టీచర్ పడాల సుశీలమ్మలతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు కుశరాజు, అక్షరాంధ్ర వాలంటీర్లు ఇందిర, శ్రీలత లతో మాట్లాడి పాఠశాలలో మరల విద్యార్థులతో కళకళ లాడేటట్లు చెయ్యడానికి అందరం కలిసికట్టుగా పని పనిచేసే స్కూల్లో ఎన్రోల్మెంట్ సంఖ్య పెంచే విధంగా కృషి చేద్దామని ఈ సందర్భంగా వారితో అనేక అంశాలపై మాట్లాడారు. ఈ విషయంలో సర్పంచ్ ప్రతినిధి రామరాజు సానుకూలంగా స్పందించి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు సంబంధం కృషి చేస్తామన్నారు.

# చిల్లపుట్టుగ బాధితులకు త్వరలో పరిహారం



**సోంపేట, ఫిబ్రవరి 11(వార్త):** కంచిలి మండలం తలపంపర పంచాయతీ చిల్లపుట్టుగా గ్రామంలో గత ఏడాది జరిగిన అమ్మవారి సంబరాల్లో విద్యుత్ షాక్ కు గురై ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు విడిచిన విషయం తెలిసిందే. విద్యుత్ శాఖ అధికారులతో పాటు స్థానికుల నిర్లక్ష్యంతో చోటు చేసుకున్న ఈ ప్రమాదంలో బాధితులంతా నిరుపేదలే. అటువంటి బాధిత కుటుంబాల తరఫున వైసీపీ నేతగా అప్పట్నుంచి ఏపీ ఈపీడీసీఎల్ ఉన్నతాధికారులతో ఫిర్యాదులు సంప్రదింపులు చేస్తూనే ఉన్నారు. ఆయా కుటుంబాలకు ఎక్స్గ్రేషియా మంజూరు చేయాలని అనేకమార్లు విశాఖపట్నం విజయవాడలో గల విద్యుత్ శాఖ ఉన్నతాధికారులను కలిసి శ్యాంప్రసాద్ రెడ్డి కోరారు. ఎట్టకేలకు ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయలు చొప్పున పరిహారం మంజూరైనట్లు ఈ నెలాఖరులోగా బాధిత కుటుంబాలకు చెందిన వ్యక్తుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు ఏపీ ఈపీడీసీఎల్ చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ తెలిపినట్లు శ్యాం ప్రసాద్ రెడ్డి సమాచారం అందజేశారు. దీని పట్ల ఈ ప్రాంతంలో శ్యాంప్రసాద్ కృషిని గుర్తిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# శివరాత్రి ఉత్సవాల్లో అప్రమత్తంగా ఉండాలి


## -తహసీల్దార్ అప్పలస్వామి



**సోంపేట, ఫిబ్రవరి 11(వార్త):** రానున్న మహాశివరాత్రి ఉత్సవాలలో మండలంలోని ఆయా శివాలయాల ఉత్సవ కమిటీలు అప్రమత్తంగా ఉంటూ వేడుకలను ప్రశాంతంగా నిర్వహించాలని మండల తహసీల్దార్ బి అప్పలస్వామి సోంపేట సీఐ మంగరాజు సూచించారు. ఈ మేరకు బుధవారం బారువ గ్రామంలో కోటిలింగేశ్వరాలయంతో పాటు పలు దేవాలయాలను సందర్శించారు. ఆయా దేవాలయాల కమిటీలతో మాట్లాడారు. ప్రతి దేవాలయం వద్ద కమిటీలు ప్రత్యేక సహాయక బృందాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. క్యూలైన్లను సక్రమంగా నిర్వహించాలని అందుకు వలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సముద్ర తీరంలో పుణ్యస్నానాలు ఆచరించే భక్తుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అలాగే ట్రాఫిక్ నియంత్రణ భద్రత విషయంలో పోలీస్ రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేస్తాయని తెలిపారు. వీరితోపాటు బారువ ఎస్సై హరిబాబు నాయుడు రెవెన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ తదితరులు ఉన్నారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పలాస, ఫిబ్రవరి 11(వార్త):** ఈ నెల 13న (శుక్రవారం) ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు 33/11 కేవీ మరమ్మతు నేపథ్యంలో అంతరాయం ఏర్పడుతుందని పలాస ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ /ఆపరేషన్ /తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ/ పలాస డివిజన్ జి యజ్ఞేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. 33/11 కేవీ పలాస, సబ్ స్టేషన్, పరిధి లో అన్ని 11కేవ్ ఫీడర్‌లో లైన్స్ మరమ్మతుల కారణంగా విద్యుత్ నిలుపుదల ఉంటుందని చెప్పారు. మొగలిపాడు, శ్రీనివాసనగర్ (పలాస), ఉదయపురం, పలాస ఎమ్మార్వో కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం ఏరియా, శాసనం, ఉల్లాసపేట, పురుషోత్తపురం, వాసుదేవ పేట, ఎస్బిఐ ఏరియా, గవర్నమెంట్ హాస్పిటల్ ఏరియా, బత్తులవీధి, పెద్దవీధి, బద్దిపోలమ్మ గుడి ఏరియా, టోల్ గెట్, కరెంట్ ఆఫీస్ టు ఇందిరాగాంధీ బొమ్మ టు హరిశంకర్ సినిమా హల్ వరకు, (కెటి రోడ్డు, సాయినగర్, వివేకానదా కాలనీ, శివాజీ నగర్, సుడికొండ ఏరియా, రోటరీ నగర్, ఐటి రోడ్, లేబర్ కాలనీ, జీజీ కాలేజీ రోడ్, మున్సిపాల్ ఆఫీస్ ఏరియా, గాంధీ నగర్, శారదానగర్ ఫిష్ మార్కెట్, కాశీబుగ్గ డెంకివీది, హరిజన వీది, న్యూ కాలనీ పోలీస్ స్టేషన్ ఏరియా, ఆంధ్ర బ్యాంకు రోడ్, పల్లివీది పరిసర ప్రాంతాలలో ఎస్ బి ఎస్ స్కూల్ ఏరియా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ప్రకటనలో పలాస ఎఈ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించ వలసినదిగా విజ్ఞప్తి చేశారు.



# ఇచ్ఛాపురంపై మకారాంపురం జట్టు గెలుపు

**ఇచ్ఛాపురం,ఫిబ్రవరి 11 (వార్త):** వెచ్చా జయంతి స్మారక అంతరాష్ట్ర క్రికెట్ పోటీల్లో భాగముగా మకరాం పురం మరియు ఇచ్ఛాపురం జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో భాగముగ టాస్ గెలిచి ఇచ్ఛాపురం జట్టు బ్యాటింగ్ ఎంచుకోగ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 153 పరుగులు చేసారు. మకరంపురం బౌలర్ సాత్విక్ 3 వికెట్లు తీసుకోగ అనంతరం మకరంపురం జట్టు 16.2 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 154 పరుగులు చేసారు. మకరంపురం బాట్స్మన్ ధీరజ్ 54 పరుగులు సాత్విక్ 45 పరుగులు చేసారు. మకరంపురం జట్టు సభ్యుడు సాత్విక్ 42 పరుగులతో పాటు 3 వికెట్లు తీసుకున్నందుకు మ్యాన్ ఆఫ్ ది ది మ్యాచ్ గా నిలిచారు. అంపైర్లు గా మన్మధ ప్రేమ్ వ్యవహరించారు. మ్యాచ్ కేశవరావు బత్తిన కృష్ణయ్య, కాళ్ళ దిలీప్ యాదవ్, షేక్ మున్నా ఆధ్వర్యం లో జరిగింది.



## పలువురికి మాజీ మంత్రి సీదిరి పరామర్శ



**పలాస, ఫిబ్రవరి 11 (వార్త):** వైఎస్ఆర్ కుటుంబ సభ్యులు ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకొని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు బుధవారం మృతి చెందిన కుటుంబాలను పరామర్శించారు. పలాస నియోజకవర్గం పరిధిలో వివిధ పరామర్శ కార్యక్రమాల్లో పాల్గొన్న వైస్సార్ కాంగ్రెస్ పార్టీ డాక్టర్స్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆయా ఆయా కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. పలాస మండలం, బ్రహ్మణతర్ల గ్రామానికి చెందిన బమ్మిడి హేమలత ఇటీవల మరణించారనే విషయం తెలుసుకుని వారి కుటుంభ సబ్యులను సీదిరి పరామర్శించారు. వజ్రపుకొత్తూరు మండలం, చినవంక గ్రామానికి చెందిన సైన ఆనంద రావు, సోర్ర ధర్మారావు ఇటీవల మరణించారనే విషయం తెలుసుకుని కుటుంబసభ్యులను సీదిరి పరామర్శించారు. ఈకార్యక్రమంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పైల.వెంకటరావు, జిల్లా కార్యదర్శి బత్తిని హేమేశ్వరరావు, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మునిసిపల్ విభాగం సంయుక్త కార్యదర్శి బడగల బల్లయ్య, వజ్రపుకొత్తూరు ఎంపీపీ ఉప్పరపల్లి ఉదయకుమార్, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పలాస-కాశీబుగ్గ పట్టణ అధ్యక్షులు శిష్టు.గోపీ, పలాస మండలం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దువ్వాడ రవి, వడ్డీ కరుణాకర్, కర్ర గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ పర్యటన



**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 11 (వార్త):** మున్సిపల్ కమిషనర్ రమేష్, శానిటరీ ఆఫీసర్ ఉపేంద్ర వార్డుల పర్యవేక్షణ లో భాగంగా స్థానిక 15వ వార్డు బోరవీధిలో భయంకరంగా ఉన్న కాలువ ను పరిశీలించారు. కాలువ స్లాబ్స్ పూర్తిగా పాడైందని దాన్ని తొలగించి మరమ్మతులు చేస్తామని తెలిపారు., పట్టణ ప్రధాన కార్యదర్శి, వార్డ్ ఇంచార్జి నందిగం కోటేశ్వరరావు,వార్డు సమస్యలు వివరించారు.

## శివరాత్రి ఏర్పాట్లపై అసిస్టెంట్ కలెక్టర్ సమీక్ష



**జలుమూరు, ఫిబ్రవరి 11(వార్త):** శ్రీముఖలింగంలో ఈ నెల 15 నుంచి నిర్వహించనున్న మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్ బుధవారం పరిశీలించారు. ఉత్సవాలకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో వివిధ ఏర్పాట్లను ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం ఏర్పాటు చేస్తున్న క్యూలైన్లను, దర్శన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు ఇచ్చారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అదేవిధంగా స్వామి వంశధార నదికి భక్తులు చేరుకునే మార్గాన్ని తనిఖీ చేసి రాకపోకలు సజావుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట ఆర్డీఓ సాయిప్రత్యూష , తహశీల్దార్ రామారావు, ఆలయ ఈఓ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు. ఉత్సవాలు ప్రశాంతంగా, సజావుగా సాగేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అసిస్టెంట్ కలెక్టర్ సూచించారు. కానీ జిల్లా ఉన్నత అధికారులు సూచించేది ఒకటి ఈ. ఓ. మరియు ట్రస్ట్ బోర్డ్ కమిటీ చేసేది ఒకటి అని గ్రామ ప్రజలు వాపోతున్నారు. అలాగే పాత్రికేయులు వివరాలు కోరగా దాటవేతదోరణ వ్యవహరిస్తున్నారు.

## జలుమూరులో ఆగని పశువుల అక్రమ రవాణా?

### - నిఘా పెంచాలని ప్రజల డిమాండ్

**జలుమూరు, ఫిబ్రవరి 11 (వార్త):** జలుమూరు మండలంలో పశువుల అక్రమ రవాణా కొనసాగుతోందన్న ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ఒడిశా తదితర ప్రాంతాల నుంచి పశువులను తీసుకువచ్చి మండల పరిధిలోని నారాయణవలస--జలుమూరు ప్రాంత పొలిమేరల్లో తాత్కాలికంగా నిల్వ చేసి, అనంతరం ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు సమాచారం. ప్రతి గురువారం నారాయణవలస సంత అనంతరం భారీ వాహనాల ద్వారా కొంత దూరం తరలించి, అక్కడి నుంచి లారీలలో లోడ్ చేసి పంపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై అధికార యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. గోమాతను పూజించే సంస్కృతి ఉన్న నేపథ్యంలో పశువుల అక్రమ రవాణా ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయని పలువురు పేర్కొన్నారు. సంబంధిత శాఖలు నిఘా పెంచి, వాస్తవ పరిస్థితులను పరిశీలించి చట్ట విరుద్ధ కార్యకలాపాలు ఉన్నట్లయితే కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ ఆరోపణలపై అధికారుల స్పందన తెలియాల్సి ఉంది. మండలంలో అక్రమ రవాణా పూర్తిగా అరికట్టేందుకు సమగ్ర తనిఖీలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# 17న చలో విజయవాడ విజయవంతం చేయాలి

### -యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కిశోర్‌కుమార్




**పలాస, ఫిబ్రవరి 11(వార్త):** ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఆర్థిక బకాయిలు చెల్లించాలని, 12వ పిఆర్సి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17న తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సంపతిరావు కిషోర్ కుమార్ పిలుపునిచ్చారు. కాశీబుగ్గ ఉన్నత పాఠశాలలో బుధవారం రాత్రి రణభేరి 2.0 కార్యక్రమంలో భాగంగా చలో విజయవాడ సన్నాహక సమావేశం జిల్లా కార్యదర్శి కంచరాన రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12వ వేతన సవరణ కమిషన్ ను నియమించాలని, మధ్యంతర భృతిని 29శాతం ప్రకటించాలని, ఉద్యోగులకు బకాయి ఉన్న డిఎలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కుటుంబ సంక్షేమ డైరెక్టర్ గుంట కోదండ రావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులకు హాని కలిగించే అనేకమైన పెన్షన్ సవరణలు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాయని, వీటిని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఆర్థిక సమస్యల పరిష్కారానికి రాష్ట్ర సంఘం చేస్తున్న చలో విజయవాడ కార్యక్రమంలో ఉపాధ్యాయులంతా విజయవంతం చేయాలని కోరారు. పోరాటాలు ద్వారా మాత్రమే ఉద్యోగుల హక్కులు పరిరక్షించ బడతాయని, పోరాటానికి సిద్ధం కావాలని అన్నారు. జిల్లా కార్యదర్శులు జయరాం మాలి, ఎం మురళీ ప్రకాష్, రాష్ట్ర కౌన్సిలర్లు లఖినాన వెంకటా చలం, బల్ల చిట్టిబాబు, మాట్లాడుతూ పిఆర్సి, ఆర్థిక బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలైనా ఆర్థిక బకాయిలపై స్పందించకపోవడం ఉద్యమబాట పట్టాల్సి వచ్చిందన్నారు. వెంటనే పిఆర్సి కమిషన్ చైర్మన్ను నియమించాలని, పెండింగ్ డిఎలు ఇవ్వాలని, మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి, విద్యారంగ అభివృద్ధికి యు టి ఎఫ్ రాజీ లేని పోరాటం చేస్తుందన్నారు. ఈ సమావేశంలో వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు టి జయరాం, ఎస్ వి రమణ, సి హెచ్ ధర్మారావు, కంచరాన జయరాం, ఎన్ రవి, ఎల్ డిల్లీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి మహోత్సవాలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**నరసన్నపేట, ఫిబ్రవరి 11(వార్త):** రాబోయే మహా శివరాత్రి మహోత్సవాల సందర్భంగా నరసన్నపేట నియోజకవర్గ పరిధిలోని శివాలయాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. శ్రీనివాసరావు తెలిపారు. నరసన్నపేట సర్కిల్ కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, శివరాత్రి సందర్భంగా వివిధ పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించబడనున్న నేపథ్యంలో భక్తులు తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. మహోత్సవాల సందర్భంగా భారీగా భక్తుల రద్దీ ఉండే అవకాశం ఉన్నందున ఎటువంటి తగాదాలు, అపశృతులు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. ముఖ్యంగా బంగారం ధరలు అధికంగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో దొంగతనాల ప్రమాదం కూడా ఉండే అవకాశం ఉన్నందున మహిళలు తమ ఆభరణాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఏవైనా అనుమానాస్పద ఘటనలు లేదా సమస్యలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సిఐ విజ్ఞప్తి చేశారు. అలాగే దేవాలయ నిర్వాహకులు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని బారికేడ్లు ఏర్పాటు చేసి, సక్రమంగా దర్శన ఏర్పాట్లు చేయాలని సూచించారు.



ప్రత్యేకంగా శ్రీముఖలింగంలో నిర్వహించబడే శివరాత్రి మహోత్సవాలకు అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకున్నట్లు సిఐ ఎం. శ్రీనివాసరావు మరియు ఎస్సై గణేష్ తెలిపారు. భక్తులు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో మహోత్సవాల్లో పాల్గొనాలని పోలీసులు కోరారు.

# సమ్మెను విజయవంతం చేయాలి



**పలాస, ఫిబ్రవరి 11 (వార్త):** దేశ వ్యాప్తంగా గురువారం జరగనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సంపతిరావు కిషోర్ కుమార్ పిలుపునిచ్చారు.

కాశీబుగ్గ గాంధీ విగ్రహం వద్ద యుటిఎఫ్ ఆద్వర్యంలో బుధవారం రాత్రి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 2025 లో కార్మిక చట్టాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల పని గంటలు పెంపు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు లఖినాన వెంకటా చలం బల్ల చిట్టిబాబు గుంట కోదండ రావు రమేష్ మురళీ ప్రకాష్, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు టి జయరాం, ఎస్ వి రమణ, సి హెచ్ ధర్మారావు, కంచరాన జయరాం, ఎన్ రవి, ఎల్ డిల్లీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా దీన్‌దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి

**పలాస, ఫిబ్రవరి 11 (వార్త):** పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో గల బంకేశ్వరి కళ్యాణ మండపంలో బుధవారం " దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి వేడుకులను ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పొట్నూరు తారకేశ్వర రావు అధ్యక్షతన ముఖ్య అతిథిలుగా వేడుకలు నిర్వహించారు. దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు పాలవలస వైకుంఠ రావు, పలాస నియోజక వర్గం పూర్వ కన్వీనర్ రామానంద స్వామి జీలు మాట్లాడుతూ భారతీయ జన సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు దీన్ దయాళ్ ఉపాధ్యాయ తన జీవితమంతా దేశ సేవకే అంకితం చేశారని, ఆయన ప్రతిపాదించిన "అంత్యోదయ, ఏకాత్మ మానవతా సిద్ధాంతం " భారతదేశంలో చివరి వ్యక్తికి అభ్యున్నతి జరగాలనేది ఆయన ప్రధాన లక్ష్యంగా అమలుకావలని, ఆయన ప్రతిపాదించిన మానవతావాదం, సౌమ్యవాదం, వ్యక్తివాదం, లౌకికవాదం, పూజ్యవాదం అనే రాజకీయ ఆర్థిక తత్వాన్ని, పాశ్చాత్య కరణకు, భిన్నంగా భారతీయ సంస్కృతిక విలువలతో కూడిన విధంగా భారతదేశ అభివృద్ధికి ముందుచూపుకు బాటలు వేసే విధంగా రూపొందించారని తెలిపారు. ఆయన ఫిబ్రవరి 11- 1968 న మొఘల్ సరాయి రైల్వే స్టేషన్ లో అనుమానాస్పద స్థితిలో మరణించారని, మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆయన గౌరవార్థం, దీన్ దయాళ్ ఉపాధ్యాయ కౌశల్య యోజన, గ్రామజ్యోతి యోజన వంటి అనేక కేంద్ర ప్రభుత్వ పథకాలు, సంస్థలు నడిసే విధంగా అమలు చేశారని తెలిపారు. ఆయన సిద్ధాంతాలు తో ఈ రోజు దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని కొనియాడారు.

ఈ కార్యక్రమం లో జిల్లా మైనారిటీ మోర్చ అధ్యక్షులు మహమ్మద్ అహ్మద్ ఘనీ, జిల్లా కార్యవర్గ సభ్యులు వైశ్య రాజు మోహన్ రాజు, టౌన్ ప్రధాన కార్యదర్శి బోండా శ్రీనివాస రావు, ట్రెజరర్ కోమటూరు పాపారావు, ఎస్ సి మోర్చా నాయకులు గుంటు అప్పారావు, టౌన్ కార్యదర్శి బుద్ధరెడ్డి శ్రీనివాసరావు, రామాయణం కృష్ణమాచార్యులు, కోత గంగాధర్ తదితరులు. పాల్గొన్నారు.




## కళ్లద్దాల పంపిణీ



**జలుమూరు, ఫిబ్రవరి 11 (వార్త):** శ్రీముఖలింగం ప్రభుత్వ ఆదర్శ మోడల్ స్కూల్ విద్యార్థులకు ఉచితంగా కళ్లజోళ్లను అందజేసినట్లు హెడ్‌మాస్టర్ చింతాడ సత్యం తెలిపారు. బుధవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. గత ఏడాది నవంబర్ నెలలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో అచ్యుతాపురం పీహెచ్సీ సహకారంతో విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహించినట్లు వివరించారు. ఆ పరీక్షల్లో ఐదుగురు విద్యార్థులకు దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించగా, వారికి అవసరమైన కళ్లజోళ్లు ఇప్పుడు పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ఆరోగ్య పరిరక్షణ కూడా ముఖ్యమని, ఇటువంటి ఆరోగ్య శిబిరాలు భవిష్యత్తులో కూడా కొనసాగించాలని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యుడిగా మామిడి సత్యనారాయణ



**జలుమురు, ఫిబ్రవరి 11(వార్త):** జిల్లా కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యుడిగా జలుమూరు మండలం హరికృష్ణపేట గ్రామానికి చెందిన విద్యావేత్త మామిడి సత్యనారాయణను మంగళవారం నియమించారు. ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో జరిగిన పార్టీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. మాజీ కేంద్రమంత్రి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెడి శీలం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సర్వల అన్నాజీరావు సత్యనారాయణ పేరును ప్రతిపాదించగా, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి ఆమోదం తెలిపారు. పలువురు పార్టీ నేతలు ఈ ప్రతిపాదనకు మద్దతు తెలపడంతో ఆయనను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు నాయకులు వెల్లడించారు. ఈ సందర్భంగా మామిడి సత్యనారాయణ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి బాధ్యత అప్పగించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా కృషి చేస్తూ జిల్లా స్థాయిలో పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పని చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతనంగా నియమితుడైన సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలిపారు.

## పోలీసులకు సమాచారం ఇవ్వాలి



**నరసన్నపేట, ఫిబ్రవరి 11(వార్త):** గ్రామం లేదా పట్టణం వెలుపలికి వెళ్లే ముందు తప్పనిసరిగా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని నరసన్నపేట ఎస్సై బి. గణేష్ సూచించారు. మంగళవారం నరసన్నపేట పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ, ఇటీవల తాళాలు వేసి ఖాళీగా ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలు పెరుగుతున్నాయని తెలిపారు. దొంగతనాలను నివారించేందుకు పోలీస్ శాఖ ప్రత్యేకంగా "లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్"ను అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు తమ ఇళ్లను తాళాలు వేసి బయటకు వెళ్లే సందర్భంలో పోలీసులకు సమాచారం అందిస్తే, ఆ ఇళ్లపై ప్రత్యేక నిఘా ఉంచుతామని తెలిపారు. ఈ విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై గణేష్ విజ్ఞప్తి చేశారు. దొంగతనాల నివారణలో ప్రజల సహకారం కీలకమని, పోలీసులతో సమన్వయం ద్వారా నేరాలను అరికట్టవచ్చని ఆయన పేర్కొన్నారు.

## జోరందుకున్న కిడిమి--మదనాపురం రోడ్డు పనులు

**సారవకోట, ఫిబ్రవరి 11(వార్త):** కిడిమి, బుడితి నుంచి మదనాపురం వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణ పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్న ఈ రోడ్డు కారణంగా ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ వచ్చారు. వర్షాకాలంలో గుంతలు, దుమ్ము కారణంగా ప్రయాణం ప్రమాదకరంగా మారినట్లు స్థానికులు తెలిపారు. ఈ రహదారి అభివృద్ధి కోసం జాతీయ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్) ద్వారా ఇటీవల సుమారు రూ. 2 కోట్ల నిధులు మంజూరైనట్లు అధికారులు వెల్లడించారు. నిధుల విడుదలతో నిర్మాణ పనులు వేగవంతంగా ప్రారంభమయ్యాయి. రోడ్డు నిర్మాణం పూర్తయితే కిడిమి, బుడితి, మదనాపురం గ్రామాల మధ్య రవాణా సౌకర్యం మెరుగుపడడంతో పాటు, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా కూడా సులభమవుతుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పనులను నాణ్యతతో, నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

* కనుల పండువగా స్వామివారి బ్రహ్మోత్సవం * ఆధ్యాత్మికతతో మార్మోగిన మందస * పూజల్లో పాల్గొన్న మాజీ మంత్రి అప్పలరాజు దంపతులు * భారీఎత్తున వచ్చిన భక్తులు



# కమనీయుం.. వాసుదేవుని.. కల్యాణం



**మందస, ఫిబ్రవరి 11(వార్త):** వేదపండితుల మంత్రోచ్ఛారణ... మంగళవాయిద్యాలు... వేలాదిమంది భక్తుల శ్రీమన్నారాయణ మంత్ర జపం... ఆకాశమంత పందిరి... భూదేవంతా పెండ్లి పీట అన్నట్లు వాసుదేవుని కల్యాణం జరిగింది. తిలకించడానికి రెండు నేత్రాలు చాలవన్నట్టుగానే దివిలోని శ్రీనివాసుని పరిణయం భువిలో జరుగుతోందా అనిపించేలా ఏర్పాట్లు చేసి, శ్రీవాసుదేవునికి శ్రీదేవి, భూదేవిలతో బుధవారం కల్యాణం జరిగింది. శ్రీవాసుదేవ పెరుమాళ్ బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారు కల్యాణం కడు కమనీయంగా జరిగింది. భక్తుల గోవిందా... వాసుదేవా... శ్రీమన్నారాయణల నామస్మరణ మధ్య వాసుదేవుడు శ్రీదేవి, భూదేవిలను వివాహమాడారు. ఆగమ శాస్త్రరీతిలో స్వామి పరిణయాన్ని వేదపండితులు కల్యాణ మంత్రోచ్ఛారణ మధ్య జరిపించారు. స్వామి కల్యాణం తిలకించడానికి వివిధ ప్రాంతాలను భక్తులు భారీ ఎత్తున వచ్చారు. శ్రీత్రిదండి దేవనాథరామానుజ జీయర్ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు గోపినంబాళ్ల దాసుకూర్మాచార్యులు, వేదపండితులు వాసుదేవుని కల్యాణం వైభవంగా జరిపించారు. పూబంతులాట, పుష్పమాల న త్యాలు, కట్నచదివింపులు సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. స్వామి కల్యాణంలో మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, శ్రీదేవి దంపతులు పాల్గొన్నారు. వేదపండితులు వారిని స్వామివారి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. మహిళలు స్వామి కల్యాణానికి కోలాట నత్యం చేశారు.



## కల్యాణానికి పోటెత్తిన భక్తులు

బ్రహ్మోత్సవాల్లో భాగంగా వేకువజాము నుంచే భక్తులు వాసుదేవుని వేలసంఖ్యలో దర్శించుకున్నారు. మహిళలు గరుఢస్థంబం వద్ద పూజలు చేశారు. భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కావించారు. ఆలయం పరిసర ప్రాంతాలతో పాటు మందస పట్టణం కూడా శ్రీమన్నారాయణుడి నామస్మరణతో మార్మోగింది. యువకులు, మహిళలు స్వచ్ఛందంగా స్వామి సేవలో పాల్గొని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా కృషి చేశారు.





## భగవంతుని పరిణయమే లోక కల్యాణం

భగవంతుడైనా, మనుజుడైనా పరిపూర్ణత్వం లభించాలంటే పరిణయం అవసరమని శ్రీత్రిదండి దేవనాథరామానుజ జీయర్ స్వామి అన్నారు. భగవంతుని కల్యాణం లోకకల్యాణమన్నారు. భూదేవి, శ్రీదేవిలను శ్రీవారు పరిణయమాడినానంతరం భక్తులకు అనుగ్రహభాషమిచ్చిన ఆయన మాట్లాడుతూ భగవంతునికి నిర్ణీత రూపం లేదని, వాక్కు, మనస్సునకు అందని అతీతుడని అభివర్ణించారు. మానవునికి పూర్ణత్వాన్ని కలిగించడానికి వివాహం అనే ప్రక్రియను భగవంతుడు కల్పించాడు అని అన్నారు. కులాలన్నీ చేసేది మాధవుని సేవేనని, కులాలంటే జీవన విధానమేనన్నారు. అన్నమయ్య కీర్తనల్లో కూడా రామానుజుని స్తుతి ఉందన్నారు. నారాయణ మంత్రమే లోకానికి రక్షని, సర్వలోకాలకు తేజస్సును అందించేవి సూర్యుడు, చంద్రుడు ఈ రెండింటికి ప్రతీకగా సూర్యప్రభ, చంద్రప్రభ అనే రథాలు ఉంటాయని తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భగవంతుడు వాటిపై ఊరేగుతారన్నారు. మానవ శరీరం ఒక రథం, ఇంద్రాయాలు, గుర్రాలు, ప్రయాణం చేసేవాడు జీవుడు, నడిపిచేవాడు, సర్వేశ్వరడంటూ తత్వాని బోధించారు. బ్రహ్మోత్సవం అనేది ఒక అందమైన ప్రక్రియగా అభివర్ణించారు. మందసలోని శ్రీవాసుదేవపెరుమాళ్ స్వామి దివ్యరూపంలో ప్రపంచంలో ఎక్కడా లేదన్నారు. మధ్యాహ్నం వేలాది మంది భక్తులను అన్నదానంకావించారు. గరుఢవాహనసేవలో కల్యాణ దంపతులైన శ్రీభూసమేత వాసుదేవుని మందస పురవీధుల్లో తిరువీధుల మహోత్సవం కార్యక్రమాలు జరిగాయి.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546